
# మసి మరకలు




**'వీడే** మా శంకరం. నీతో చెప్పాను కదా ?' అంటూ ఆ యువకుడ్ని పరిచయం చేసాడు అనంతరావు. ఆ అబ్బాయివేపు పరిశీలనగా చూసేను.

చాలా బిడియపడుతూ భయం భయంగా నిల్చుని నావేపు చూస్తున్నాడు. మనిషిలో నాజూకు తనం హెచ్చు. ఒకమోస్తరు బెల్ ఫాంటు, పాలిష్టరు చొక్కా వేసుకున్నాడు. చేతికి వాచీలేదు. ముఖంమీద చిరునవ్వులేదు. దిగులు దిగమింగిన వాడిలా వున్నాడే కానీ, యీ కాలపు కుర్రాళ్లలో వుండే చురుకుదనం మచ్చుకయినా లేదు.

'కూచోండి' అన్నాను. అనంతరావు ఓ కుర్చీలాక్కుని కూర్చుంటూ 'కూర్చోరా బడుద్ధాయ్' అన్నాడు ఆ అబ్బాయితో. ఆ మాటకి చప్పున ఓ కుర్చీలో చతికిలబడ్డాడు ఆ కుర్రాడు. నాకు నవ్వొచ్చింది. ఆ నమ్రతలో నటనలేదు. ఆ వినయంలో అసహజత్వం లేదు.

నేనింతకు ముందు శంకరాన్ని చూడక పోయినా అతని గురించి నాకు బాగానే తెలుసు. మా అనంతరావు వాని గురించి చాలచెప్పాడు. పాపం! అతని తల్లీతండ్రీ చిన్నప్పుడేపోయార్ట చాల బాధలు అనుభవించి ఇంటర్ వరకూ చదివేట్ట. టైపుపరీక్షలు కూడా పాసయేడు షార్టుహేండు ప్రాక్టీసు కూడా వుంది ప్రాథమికంగా శంకరం చదువు గురించీ జీవితంగురించీ అనంతరావు చెప్పిన భోగట్టాలివి. అనంతరావు శంకరాన్ని గురించి యీ మాత్రమే చెప్పి, ఆ అబ్బాయికి మా కంపెనీలో ఏదైనా జాబ్ చూపించమని

# మసిమరకలు

బ్రతిమలాడితే నేనంతగా పట్టించుకోకపోదు నేమో! కాని—శంకరం మనస్తత్వం గురించి అనంతం చెప్పిన విషయాలు విన్నాక నాకు శంకరం మీద జాలితో కూడిన అభిమానం ఏర్పడింది. అతని గురించి కుతూహలం హెచ్చింది.

ఎప్పుడూ, ఏదో ఆలోచిస్తున్నట్టుగావుండి —ఏదో పోగొట్టుకున్నట్టుగా వుంటాట్ట. ఎవరెంత హేళన చేసినా, అన్యాయం తల పెట్టినా పెదవి విప్పి వాళ్లని ఒక్కమాట కూడా అనడు. ప్రతి విషయానికీ కరిగిపోయి చిన్నపిల్లాడిలా వలవలా ఏడ్చేస్తాట్ట. ఈ వయసులో కూడ ఏ కష్టం కలిగించే చిన్న సన్నివేశం చూసినా విపరీతంగా చలించి పోతాట్ట.

“చలపతీ— నువ్వు వాణ్ణి ఒక్కసారి చూస్తేచాలు, వాడెలాంటివాడో నువ్వే పోల్చు కోగలవు. వాడి మనసు వెన్నముద్ద అనుకో. దేవుడు వాడికి తీరని ద్రోహం చేసాడు. వాడి నెలాగయినా నువ్వే ఆదుకోవాలి. ఆ అమాయ కుడికి— కాస్త కఠినమయిన భాషలో చెప్పా లంటే— ఆ వాజమ్మకి ఈ జన్మలో ఉద్యోగం దొరకడం దుర్లభం. నువ్వు పుణ్యం కట్టు కుని వాణ్ణి ఒడ్డున పడెయ్యాలి. లాభం లేదు—” అన్నాడు అనంతరావు.

‘సరే పంపించు, చూస్తాను’ అన్నాను. “పంపించడం కాదు. నేనే వెంటబెట్టు కొస్తాను. లేకపోతే ఆ లైట్లూ హడావిడీ చూసి హైద్రాబాద్ అనుకుని విజయవాడలో దిగేసేరకం” అని నవ్వేడు. ఆ మాటలు శంకరాన్ని చూడాలనే ఆసక్తిని రెచ్చగొట్టాయి.


ఇప్పుడు అనంతరావు స్వయంగా తనతో తీసుకొచ్చిన శంకరాన్ని చూస్తే అనంతరావు మాటల్లో అబద్ధం లేదనిపించింది.

బజర్ నొక్కి, అటెండరు వచ్చేక ముగ్గురికీ కాఫీలు తెమ్మన్నాను.

ఈ అబ్బాయికి ఉద్యోగం వేయించి ఓ ఉపాధి చూపించగలగడం నాకేమంత కష్టం కాదు. అది నా చేతిలోవున్న పనే. కాకపోతే ఓసారి రావూజీగార్కి ఫోను చేస్తే చాలు. అతను నా మాట ఎప్పుడు కాదనరు.

కానయితే ఈ అబ్బాయి— యీ నోట్లో నాలికలేని మనిషి— అనంతం మాటల్లో యీ ‘వెర్రిబాగులవాడు’ పనేం చెయ్యగలడనేదే నా సందేహం. మా ఆఫీస్‌లో ఉద్దండపిండులున్నా రాయె. సందు దొరికితే చాలు చెలరేగిపోయే రకం. వాళ్లమధ్య యీ అమాయకం పక్షి వేగడం కష్టం.

కాఫీలొచ్చాయి. అనంతం, నేనూ తీసు కున్నాం. “అలా మిడిగుడ్లు వేసుకు చూస్తావేం? కాఫీ తీసుకో” అని అనంతరావు గదిమితే కాని శంకరం కాఫీ అందుకోలేదు.




శంకరాన్నిచూస్తూవుంటే ఉద్యోగంతప్పని సరిగా దొరికి తీరాల్సిన స్థితిలో వున్నాడని అర్థ మైపోతూనే వుంది. అనంతరావు చెప్పినట్టు, చేస్తే యిలాంటి వాడికే ఉపకారంచెయ్యాలి.

“ఏం చదివేవు” అడిగేను శంకరాన్ని చూస్తూ. శంకరం తడబడ్డాడు. ఆ తొట్రు పాటులో కాఫీ కాస్త చొక్కామీద వంపు కున్నాడు. అనంతరావు అతన్ని పెడచీవాట్లు పెట్టాడు. శంకరం ముఖం మాడ్చుకుని డీలాగా అయిపోయేడు.

“అలా నీళ్లు నవుల్తూ కూచోకపోతే ఇంటర్ వెలగబెట్టానని చెప్పకూడదూ ?” అనంతరావు విసుక్కున్నాడు. నా మనసు చివుక్కుమంది.

నేనింక మరి ప్రశ్నలువెయ్యలేదు శంకరాన్ని. అడగడానికేమీలేవు. ఊరికే శంకరాన్ని కన్‌ఫ్యూజ్ చెయ్యడం తప్పిస్తే. అదీకాక అనంతరావు తిట్లతో సగం కుంగిపోయేడు. ఆ దీనవదనం చూస్తే నాకు జాలేస్తోంది. టెంపరరీగా అపాయింటు చేసుకుని కొన్నాళ్ళు చూద్దాం అనిపించింది.

రావూజీగారికి ఫోన్‌చేసి విషయం చెప్పాను. ఆ తరువాత శంకరంతో అతన్ని ఉద్యోగంలోకి తీసుకుంటున్నట్టుగా చెప్పాను.

నేను ఆశించినట్టుగా శంకరం ముఖం వెయ్యివోల్టుల బల్బులా వెలిగిపోలేదు. చాలా నిర్లిప్తంగా “థాంక్సండి” అన్నాడు.

అనంతరావు మాత్రం పొంగిపోయేడు. నేను చేసిన ఉపకారానికి పదే పదే కృతజ్ఞతలు చెప్పుకున్నాడు.

* * *

శంకరం మా ఆఫీసులో చేరి నెలరోజులు కావస్తోంది. ఈ నెలరోజుల్లోనూ అతని తత్వం ఏమిటో ఊహించలేక పోయేను. అతని అమాయకత్వానికి జాలి, సానుభూతీ కలిగేవి. కానీ అప్పుడప్పుడు చెప్పలేని విసుగు, చిరాకు కలిగేవి. ఎవరితోనూ కలవడు. పిలిస్తే కానీ పలకడు. ఏదో ఆలోచిస్తూ వుండిపోతాడు.

పోనీ పని విషయం చూద్దామా అంటే— అదీ అంతంత మాత్రమే. చాల స్లో. ఏ పని చేసినా, ఎలా చేస్తే ఏం కొంపలంటుకు పోతాయో అన్నట్టు చేస్తాడు. అందువల్ల తొందరగా డిస్పేచి కావల్సిన కాగితాలు చాల ఆలస్యం అవుతున్నాయి. అర్జంటు కాగితాలు టైపు చెయ్యమంటే అనవసరంగా ఆందోళన

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!




1, పట్టాభి మార్కెట్........మచిలీపట్నం
2, శేషయ్య వీధి..........విజయవాడ-1
3. ట్రంకు రోడ్డు..........నెల్లూరు
4. 6 కార్ స్ట్రీట్..........తిరుపతి
5. గాంధీ రోడ్డు..........తిరుపతి
6. సుభాష్ రోడ్డు........అనంతపురం
7. ఎవెన్యూ రోడ్డు.......బెంగుళూరు
8. గాంధీ బజారు........బెంగుళూరు
9. గాంధీ బజారు.........షిమోగా
10. మునిసిపల్ మార్కెట్.........కర్నూలు
11. జయంతి బిల్డింగ్స్.........బెంగుళూరు
12. మద్రాసు రోడ్డు..........కడప
13. రామన్‌కోయిల్ స్ట్రీట్......చిత్తూరు
14. నాగులకుంటరోడ్డు...నంద్యాల
15. గాంధీవిగ్రహంవద్ద - నర్సరావుపేట
16. అమ్మవారిశాలవద్ద, మార్కాపురం.

పడిపోయి సవాలక్ష తప్పులతో తయారు చేస్తాడు.

కోపంతో ఓ మాట అనేస్తే కళతప్పిన ముఖంతో, తప్పు చేసినందుకు సిగ్గుతో భారంగా, డల్‌గా అయిపోతాడు. ఓ రకంగా చెప్పాలంటే శంకరం వ్యవహారం నాకు తల నొప్పిగా పరిణమించిందనే చెప్పాలి. దానికి తోడు ఆఫీసులో తోటివారి మధ్య శంకరం పరిస్థితి చాలా నేళాకోళంగా మారినట్టు నాకు తెలుస్తూనే వుంది.

ఇలాంటి స్థితిలో శంకరం పట్ల ఎంత జాలివున్నా అతన్ని ఉద్యోగంలో కొనసాగ నివ్వడం కష్టమే.

ఇలాగే సాగితే కథే లేదు—

ఈ కథ మా ఆవిడ శంకరాన్ని చూడ టంతో అనుకోని మరో మలుపు తిరిగింది.

ఓ ఆదివారం నాడు కొంచెం పనుండి శంకరాన్ని మా యింటికి రప్పించేను. మా యింట్లో నా స్వంతానికి ఓ రెమింగ్‌టన్ టైపు మిషనుంది. కొన్ని ముఖ్యమయిన కాగితాలు తయారుచేసి, టైపు చెయ్యమని శంకరాన్ని పురమాయించేను.

శంకరం పని పూర్తి చేసేసరికి ఒంటి గంట దాటింది. అనంతరావు శంకరాన్ని తీసు కొచ్చి అప్పగించడం గురించీ, అతని మన స్తత్వం గురించీ మా ఆవిడకు ముందే తెలుసు.

"ఆ అబ్బాయిని కూడా మీతో భోజనానికి వుండిపొమ్మనండి" అంది.

శంకరం సిగ్గుతో విపరీతంగా కుంచించుకు పోయాడు. "అబ్బె, ఎందుకండీ— హోటల్‌కి పోతా" అన్నాడు మొహమాట పడిపోతూ. ఒక పట్టాన అంగీకరించలేదు. చివరికి మా బలవంతంమీద భోజనానికి కూర్చుని, ఏదో తిన్నాననిపించి చెయ్యి కడిగేసు కున్నాడు.

అంతే!

మా ఆవిడ దృష్టిలో శంకరం లాంటి కుర్రాడు లేడని ఖరారయిపోయింది.

ఆ రాత్రి భోజనాలయేక వెన్నెట్లో వాలు కుర్చీలో కూర్చుని రిలాక్స్ అవుతూ వుంటే నా ప్రక్కకిచేరి—

"ఆ కుర్రవాడు మనవాళ్ళబ్బాయే కదూ" అనడిగింది. ఆవిడ అడిగేది ఎవరి గురించో తెలీక కొంచెం తికమక పడ్డాను. ఆ తరు వాత ఆవిడ మాట్లాడేది శంకరం గురించేనని అర్థం చేసుకున్నాక 'అవును' అని తలూపేను.

# మసి మరకలు

'చాలా బుద్ధిమంతుడు. ఈ కాలంలో పుట్టవలసినవాడు కాదు. పొట్టి సత్యకాలం మనిషిలా వున్నాడు. మన వసంతకి మాట్లా డితే బాగుణ్ణు" అంది.

గతుక్కుమన్నాడు తను. ఆవిడ బుర్రలో యింత అద్భుతమైన ఆలోచన ఎప్పుడు ఉద్భ వించిందో తెలీక ఆశ్చర్యపోయేను.

"వసంతకా" అన్నాను.

"ఏం, మీ అమ్మాయికి తగడా ?"

"అది కాదే— అమ్మాయి యిష్ట పడొద్దూ ?" అన్నాను. ఇలా అనడంలో నాకు శంకరం గురించి అనంతరావుకున్న అభి ప్రాయంకన్నా ఉన్నతమయిన అభిప్రాయం ఏమీ లేదన్న విషయం నాకే స్ఫురించింది.

"నయం— ఆ అబ్బాయి అభిప్రాయం ముందే తెలిసినట్టు. ఇంక అమ్మాయి అభి ప్రాయమే మిగిలినట్టున్నా! ముందు అబ్బా యిని కదిపి చూడండి. అతను ఒప్పుకుంటే అమ్మాయిదేముంది? ఉద్యోగం యిచ్చేరు కదా! ఆపాటి మాట వినకపోడు."

మా ఆవిడ ప్రవేశపెట్టిన సరికొత్త ఆలో చనతో నా తల కొంచెం పదునెక్కింది. "సరే చూస్తాను" అన్నాను.

* * *

తరువాత శంకరంమీద నాకు ప్రత్యేకంగా శ్రద్ధ పెరిగిందనే చెప్పాలి. అతన్ని జాగ్ర త్తగా గమనించసాగేను. మా ఆవిడ చెప్పి నట్టు మా వసంతకి ఇంతకన్నా మంచి సంబంధం వెతకడం ఈ పరిస్థితుల్లో సాధ్యం కాకపోవచ్చు.

శంకరానికేం తక్కువ? జీవితంలో అనేక మయిన ఆటుపోట్లకి గురవడం చేత కాస్త బెరుగ్గా, భయంగా ఉన్నట్టు కనిపిస్తాడు తప్ప? తనకంటూ ఓ సంసారం ఏర్పడితే అతనే మారుతాడు.

సంబంధం విషయం అనంతరావు ద్వారా మాట్లాడితే ఎలా వుంటుందో! శంకరానికి అతని మాటంటే గొప్ప గురిలా వుంది. కాని బావుండదేమో! ఈ విషయంలో ఏమైనా నేనే ప్రయత్నించాలి.

అనుకున్నదే తడవుగా నా ప్రయత్నాలు సాగించేను. శంకరాన్ని చాలాసార్లు భోజనానికి పిలిచి బలవంతంగా యింట్లో వుంచేసాను. మా ఆవిడేం తక్కువ చెయ్యలేదు. భోజనా

అప్పుడు ఏవో సాకులతో తను తప్పుకుని వసంతని వడ్డనకి పిలిచేది. వసంత వడ్డిస్తూ వుంటే శంకరానికి ఒక్క ముద్ద గొంతు దిగేది కాదు.

ఓ పర్యాయం వసంతతోపాటు శంకరాన్ని కూడా తోడ్కుని సినిమాకి వెళ్ళాను. ఇంటర్వెల్‌లో వాళ్ళకి కాస్త మాట్లాడుకునే అవకాశం యిద్దామని బయటకి వెళ్ళి కాస్సేపు జాప్యం చేస్తూ అటూ ఇటూ పచార్లు చేసాను. హాల్లోకి వచ్చేసరికి శంకరం ఎటో ముఖం తిప్పేసుకుని బుద్ధిమంతుడిలా చూస్తూ కనిపించేడు.

ఇంక యిలా కాదనిపించింది. నాలో పట్టుదల మరింత హెచ్చింది. శంకరాన్ని నా వేపు లాక్కోడానికి చివరి అస్త్రం కూడా ప్రయోగించ దలిచాను.

మర్నాడు ఆఫీసులో శంకరాన్ని నాగదిలోకి పిలిపించాను. శంకరం వినయంగా వచ్చి నిల్చున్నాడు.

"శంకరం— వెరీ సారీ— నీకో బాడ్ న్యూస్— రావూజీగారు ఫోనుచేసి చెప్పారు— నీ పోస్టులో మరో కాండిడేట్‌ని వెయ్యమని— నీపని సంతృప్తికరంగా లేదని అతని కొలీగ్‌కి తెలిసిందిట. ఈ సమస్యని ఎలా ఎదుర్కోవాలా అని సతమత మవుతున్నాను" అన్నాను.

నేను ఊహించినట్టుగానే శంకరం వజవజలాడిపోయేడు. ఆకులా వణికి పోయేడు.

"సార్— ఈపాటి ఉపాధి లేకపోతే..." దుఃఖంతో అతని గొంతు పూడ్చుకుపోయింది. మాట పెగల్లేదు.

"అవునవును—డోంట్ వర్రీ— నీ విషయంలో ఆయనతో గట్టిగా చెప్పదలిచానుకో— ఇటీస్ పర్సనల్లీ మై కేస్— శంకరం మా కాబోయే అల్లుడని గట్టిగా చెప్తాను. నీ విషయంలో గట్టి పట్టుదలగా వ్యవహరించదల్చుకున్నాను. నువ్వు ధైర్యంగా వుండు— ఒ.కె?" అన్నాను అతని ముఖంలో భావాల్ని చదవడానికి ప్రయత్నిస్తూ.

నాకు తెలుసు—ఇంత సూటిగా,ధైర్యంగా, నిర్లజ్జగా అనగలిగే శక్తి— నాకు నా కుర్చీ యిచ్చిందని.

ఒక మనిషిని— అందులోకీ నా సబార్డినేట్‌ని— పైపెచ్చు ఓ మెతక మనిషిని —ఎక్కడ దెబ్బతీస్తే లొంగుతాడో— నా దారికొస్తాడో నే నెరుగుదును. శంకరాన్ని అల్లుడుగా చేసుకోవాలనే మా ఆవిడ పట్టుదలా, వసంత భవిష్యత్తు గురించి తండ్రిగా నాకుండే ఆశలూ నాచేత యిలా ప్రవర్తింపచేసాయని నన్ను నేను సమర్థించుకున్నాను.

నా టానిక్ శంకరం మీద బాగా పనిచేసినట్టుంది. నోటమాట రాకుండా అవాక్కయి వుండిపోయేడు.

అప్పటికారంగం ముగించాలి అనిపించి, "వెళ్ళి నీపని చూసుకో— సాయంత్రం ఓసారి యింటిదగ్గర కనిపించు" అన్నాను.

* * *

ఆ సాయంత్రం శంకరం మా యింటికి రాలేదు. వచ్చితీరుతాడని నమ్మకంగా ఎదురు చూసిన మాకు నిరాశే మిగిలింది.

మర్నాడు ఆఫీసుకెళ్ళేసరికి టేబిలు మీద శంకరం రాజీనామా, ఓ ఉత్తరం నన్ను వెక్కిరిస్తూ కనిపించేయి. విప్పి చదివాను.

"సార్,

ఇలా మీకు పర్సనల్‌గా ఉత్తరం రాస్తున్నందుకు మన్నించండి. కాని మీరు కొన్ని





అందుకోసమే ప్రొటీన్లతో నిండిన
హేలో ఎగ్ షాంపూ

తగినంత పోషణ లేకపోతే, మీ జుట్టు పల్చగా, నిర్జీవంగా వెలవెల పోతూ కనిపించవచ్చు. మొఖమల్‌లా మెరిసే బంగారు రంగు గల మృదువైన హేలో ఎగ్ షాంపూ, తన ప్రొటీన్ సమృద్ధమైన పోషక సూత్రీకరణతో మీ జుట్టును మళ్లీ అందంగా తీర్చి దిద్దుతుంది. దానికి కావలసిన పౌష్టిక తత్వం అంతా ఇస్తుంది. మీ జుట్టు హేలో ఎగ్ షాంపూ యొక్క పాల మీగడలాంటి నురుగు మీ జుట్టులో చొచ్చుకు పోయి, దాన్ని సజీవంగా, శుభ్రంగా మిలమిల మెరిసేలా చేస్తుంది.

హేలో ఎగ్ షాంపూ...
దట్టమైన, మరింత దిట్టమైన జుట్టు కోసం.

## వింత ఆచారం !

ఇండోనేసియాలో వో వింత ఆచారం యీ నాటికీ ఉన్నదట. వధూ వరులకు యధాశాస్త్రంగా పెళ్ళయ్యాక శోభనపురాత్రిని వో గదిలోగాక వో పెద్దగదిలో మధ్య తెరలుకట్టి వో చిన్నగదిలా తయారుచేస్తారట. ఆలోపల వధూవరులు తమ మొదటిరాత్రి గడపాలట. ఆ తెరలగది బయట వధూవరులకు చెందినవారు పడుకుంటారట. తెరతో చేసినగదిలో వధూవరులతోపాటు వో ముసలామె కూడా ఉంటుందట. వరుడు వధువుతో ప్రేమగా సంచరిస్తున్నాడా?లేదా?అని ఆ ముసలామె వరుసగా మూడురాత్రులు చూసి, వో నిర్ణయానికి వచ్చి ఆ నిర్ణయాన్ని వధువుతల్లిదండ్రులకు చెప్తుందట. అప్పుడు వారు సంతృప్తి చెందుతారట.

## కృత్రిమ గర్భధారణ !

టెస్ట్ ట్యూబ్ బేబీ విషయంలో మానవుడు విజయుడయ్యాక అతని ఆశ అంతులేనిదయింది. వీర్యం కృత్రిమ వాతావరణంలోదాచి, ఆ వీర్యంతో సంతానం లేని స్త్రీలకు సంతానం కలుగజేయ వచ్చని కనుగొన్నాడు. అమెరికా వంటి దేశాలలో బ్లడ్ బ్యాంకులవలె స్పెరమ్ బ్యాంకులు పుట్టాయి. ఆరోగ్యమయిన మగవాడు అక్కడికి వెళ్ళి తన వీర్యాన్ని అమ్ముకొనవచ్చు. ఒకసారి వీర్యదానానికి సుమారు రెండువందల రూపాయలవరకు ఇస్తారట. అలా వచ్చిన వీర్యాన్ని ఆరు భాగాలు చేసి కృత్రిమ వాతావరణంలో భద్రపరచి, ఒక్కో భాగాన్ని 480 రూపాయలకు ఆ బ్యాంకు అమ్ముతుందట. కృత్రిమ పద్ధతిలో గర్భం ధరించాలనుకున్న స్త్రీకి యీ వీర్యాన్నినెలకు రెండుసార్లు చొప్పున ఆరునెలలు

## ఫాక్ట్స్ ఫైల్

ఆమె జననేంద్రియంలో ప్రవేశపెడ్తారట. అసలా యీ రకం గర్భధారణకు 5760 రూపాయలవు తుందన్నమాట. అమెరికాలో 1979సంవత్సరంలో 15వేల మంది గర్భం ధరించారట.

**కుందేలు వెనుక చూపు !**

ప్రాణికోటిలో ఒక్క కుందేలు మాత్రమే తల గానీ, శరీరంగాని తిప్పకుండా కేవలం కళ్ళుతిప్పి తన వెనుక వస్తున్నవాటిని, వస్తువులను చూడగల దట.

**ఉత్తరప్రదేశ్‌లో మెదడువాపు !**

ఉత్తరప్రదేశ్‌కు చెందిన గోరక్ పూర్, బస్తీ, ధియోరియా జిల్లాలలో మెదడువాపు వ్యాధివల్ల సుమారు 260మంది చనిపోయారట. గోరక్ పూరు ఆసుపత్రిలో 176మంది చనిపోయారట. ఈ వ్యాధి భయంకరంగా క్షణాలమీద వ్యాపించి ప్రాణాలను బలిదీసుకుంటుందట.

**రాజు తలుచుకుంటే... !**

అలనాడు జయ పూరు మహారాజుగారు లండన్ వెళ్ళినప్పుడు తనకూడా తానక్కడున్నాళ్ళూ త్రాగడానికి గంగాజలం వో బిందెతో తీసుకు వెళ్ళేవారట. ఆ బిందెలో 343 కిలోల నీరు పడు తుందట. ఆ గుండిగకన్నా పెద్ద సైజు బిందె వెండితో చేసినదట. ఇప్పుడుది జైపూరుమహలులో ఉన్నదట.

**అమెరికాలో కుక్కల పందాలు !**

కోడిపందాలు లాగా యిప్పుడు అమెరికాలో కుక్కపందాలు ఆరంభించారట. ఈ పందాల కోసం కుక్కలకు విడిగా ట్రయినింగ్‌లిస్తున్నారుట కూడా- ఇది ఒక అసభ్యకరమైన, భయంకరమైన వినోద మని, జీవులకు సందేహంపెట్టి, అని చస్తూంటే వినోదించడం సబబు కాదని జీవ కారుణ్య సంఘం అంటున్నదట

**కోటీశ్వరుల దేశం !**

అమెరికాలోఆరులక్షలమంది కోటీశ్వరులున్నారట. మిగతావారిలో కొన్ని లక్షలమంది లక్షాధికారులుట. కొన్నిలక్షల కోట్లమంది బిల్లి లక్షాధికారులా యిహ! ఈ కోటీశ్వరుల సంఖ్య సంవత్సరానికి పది శాతం పెరుగుతోందట.

**మాయజ్ ఆదాయం !**

సూయజుకాలువ జగత్ ప్రఖ్యాతి చెందినది. ఈ "సూయజు కెనాల్"సంవత్సరాదాయం సుమారు 65 కోటి డాలర్లకు పైన ఉన్నదట. ప్రపంచంలో యింత ఆదాయం మరో ఏ కెనాలుకూ లేదట.

**కీర్తిశేషుల దరఖాస్తులు !**

కాన్పూరులో మధ్యంవేలంవేసేసందర్భంలో పాట పాడడానికి, టెండర్లు వేయడానికి తమకు అర్హత కోసం "సాల్వెన్సీ" సర్టిఫికెట్లు కోసం దరఖాస్తు పెట్టుకున్న కొందరు మహనీయులలో కీర్తిశేషులు కూడా ఉన్నారట. ఇంటిపన్ను, నీటిపన్నూ కట్టు తున్నట్లు దాఖలాలతో ఉన్న యీ దరఖాస్తు సొంతదారులెవరో అని చేసిన విచారణలో ప్రస్తుతం ప్రాణాలతో లేని, ఆరేడేళ్ల క్రితమే చనిపోయినవారి పేరులతో కొన్ని వచ్చాయుట.

---

## మనసు మరకలు

వ్యక్తిగతమయిన విషయాలు ప్రస్తావించేరు కనుక యిలా వ్రాయక తప్పడంలేదు—

రావుజీగారు ఆజ్ఞాపించిన మేరకు నా ఉద్యోగం ఊడిపోక తప్పదన్న విషయం నేనర్థం చేసుకున్నాను. ఆ స్థానంలో నేనుండ డానికి పూర్తిగా అ న ర్హు డి న ని కూడా అర్థమయింది. నా ఉద్యోగం కాపాడడానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానని చెప్పారు. కృతజ్ఞుడ్ని. కాని — దానికి మీరు కోరిన ప్రతిఫలం—ఆ మూల్యం నేనుచెల్లించుకోలేను. మీ అమ్మాయిగారికి నాకంటె స్వతంత్రుడూ, సమర్థుడూ అయిన యువకుడ్ని మరొకర్ని చూడండి—

నేను మొదటినుంచీ కష్టాల్లోనే పెరిగాను. దిగుళ్ళ కొండలనే మోసాను. వెతల సము ద్రంలోనే మునకలు వేస్తున్నాను. నాకు తెలుసు. నేను పట్టిన ప ని కి రా ని మెతక మనిషినని.

నే నెందుకిలా తయారయ్యానో బహుశ నాకే తెలీదు. తల్లీ, తండ్రీలేని నన్ను చేరదీసి స్వయంగా నామీద లేని అధికారాలు సంపా దించుకుని పెత్తనం సాగించేడు— ఒకాయన. తన క్రూరమైన ప్రవర్తనతో నామీద బల మైన ముద్ర వేసాడు. నేను లౌక్యం తెలీని మనిషిగా, గంగిగోవులా, తన మాటలకీ చేతలకీ తల వూపుతూ వుండే చవటగా తయారవడం అతనికిష్టం. అతను ఆడ పిల్లల తండ్రి. ఆస్తిపరుడు. వాళ్ళ పెద్ద పిల్ల మూగతనంతో— అంద వికారంతో— అతనికొక సమస్యగా మిగిలిపోకుండా— ఆ పిల్లని, కాదు, ఆ గుదిబండని నామీద మోపి తను తేలికగా శ్వాసపీల్చుకోవాలని అ త ని ఆలోచన.

అందుకే అనాధుడినయిన నన్ను చేరదీసి, పెంచి పెద్దచేసి, చదివించాడతను. అతని అవసరం తీరేక అతనికి ద్రోహం తలపెట్ట లేను. మీ అమ్మాయిని పెళ్ళి చేసుకుంటే అతని ఆశల్ని విలువునా కూల్చినవాడినే అవు తాను. అందుకే రిజైన్ చేస్తున్నాను. మళ్ళీ ఆయనే నాకోదారి చూపించకపోడు.

క్షమించండి, ఈ అయోగ్యుడ్ని.

— శంకరం"

ఉత్తరం చదివేక నాలో సన్నని వణుకు మొదలయింది. లజ్జా భారంతో క్రుంగిపో సాగేను.

అద్దంలాంటి స్వచ్ఛమయిన శంకరం మంచి మనసుమీద మరకలు ముద్రించి కలు షితం చేసిన ఆ వ్యక్తి ఎవరో నేను ఊహించ గలను. ఈ పాపంలో నాక్కూడా కొంచెం భాగస్వామ్యం వుంది కదూ.